

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,1 జులై 2025 | 8 పేజీలు

### ప్రభుత్వ ఉద్యోగులు
## మార్గదర్శులుగా,ఆదర్శంగా నిలవాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పేదరికం లేని సమాజ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం సదాశయంతో చేపట్టిన పి4 కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యక్షంగాను, మండల, డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాను జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి పి-4 కార్యక్రమం, గృహనిర్మాణ ప్రగతి, జీఎస్టి ఆదాయ సేకరణ అంశాలపై ఆదేశాలు జారీ చేసారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలతో బాటు ప్రజలను భాగస్వాములను చేసి ప్రతి ఇంటికీ అభివృద్ధి-ప్రతి జీవితానికి ప్రగతి మౌలిక ఆశయంతో రాష్ట్రంలోని పేదల జీవితాలలో నవ వికాసం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగాపి-4 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

ప్రభుత్వ ఆశయాన్ని, లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చి మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఇందు కనుగుణంగా జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి ఉద్యోగి ఒక కుటుంబాన్ని, మండల స్థాయి ఉద్యోగి రెండు, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో సెంకడ్ ఇన్ ర్యాంకు ఉద్యోగులు మూడు, జిల్లా అధికారులు ఐదు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బంగారు కుటుంబాల జీవన స్థాయిని పెంచేందుకు సుమారు 15ప్రమాణిక అంశాలతో

- తరువాయి 2లో..

### జూలై 1న సీఎం పర్యటన నేపథ్యంలో
## కట్టుదిట్టమైన ఏర్పాట్లు



- కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో సభాస్థలిని స్వయంగా పరిశీలించి ప్రజాప్రతినిధులకు, అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచన

**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** జూలై 1వ తేదీన కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్‌ఆర్డీవో కార్తీధాత్మసభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈమేరకు సోమ వారం ఉదయంజిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చినరాముడు, రాజమండ్రి ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్. మురళీకృష్ణ ,డీఎస్పీ జి.దేవ కుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందులదుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,స్థానిక కూటమి నాయకుల తో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు.సమర్థవంతమైన భద్రతా ఏర్పాట్లు,హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

## దివ్యాంగులకు అండగా
## కూటమి ప్రభుత్వం..

- ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారంఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యు ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో436 మంది దివ్యాంగులకు సుమారు రూ.68 లక్షలతో 630 కృత్రిమ

- తరువాయి 2లో..

### వెంకటాయపాలెం గ్రామాన్ని
## ఆర్అండ్ఆర్ జాబితాలో చేర్చాలి

-ఎమ్మెల్యే శిరీష దేవి వినతి

**కూనవరం,మేజర్‌న్యూస్ :** వెంకటాయపాలెం గ్రామస్తులు విజయవాడ కేంద్రంలో ఉన్నటువంటి పోలవరం ఆర్అండ్ఆర్ కమిషనర్ రామ్‌సుందర్‌రెడ్డిని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మరియు తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రంజిత్ ఆధ్వర్యంలో కలవటం జరిగింది. ఆర్అండ్ఆర్ కమిషనర్ దరఖాస్తు ఇస్తూ వెంకటాయపాలెం గ్రామం 2022 సంవత్సరం నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది దానికి సంబంధించి ఇప్పటి వరకు రెండు సర్వేలు పూర్తి చేయడం జరిగింది సర్వేలు అయినట్లుగా వారికి సర్వే పత్రాలు కూడా ఇవ్వటం జరిగింది కానీ రెండుసార్లు

- తరువాయి 2లో..



## ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్



- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగుతుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడేవారిపై కఠిన చర్యలు గైకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టంచేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచులకు

- తరువాయి 2లో..

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం - డా. చప్పిడి




**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆర్.ఎం.పి సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్యసేవలు అందిస్తూ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామీణ వైద్యులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు, వాటికి తీసుకోవలసిన కనీస జాగ్రత్తలను గుర్చి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో ప్రతి గ్రామీణ వైద్యుడు పాలుపంచుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని దానికి గ్రామీణ వైద్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జూలై 1వ తేదీ డాక్టర్స్ డేని పురస్కరించుకుని రూరల్ మెడికల్ ప్రాటిషనర్స్కు సి.ఎం.ఇ. వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సొసైటీ ప్రధాన కార్యదర్శి గునిపే శోభన్‌బాబు స్వాగతం పలికారు. జి.జి.హెచ్. అనస్తీషియ హెచ్.ఒ.డి. డా. ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్స్ నిపుణులు డా. బొండా సూర్యరావు, చెస్ట్ ఫిజిషియన్ డా. ముత్తా వంశీకృష్ణ, దంత వైద్యులు డా. చైతన్య ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ప్రసన్నకుమార్, డా. బొండా సూర్యరావు, డా. ముత్తా వంశీకృష్ణ, డా. చైతన్య, డా. చప్పిడి వెంక టేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు డా. బి.సి.రాయ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉత్తమ వైద్యులుగా ఎదగాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు గ్రామీణ వైద్యులు కృషి చేయాలన్నారు. డాక్టర్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా. ప్రసన్నకుమార్, డా. సూర్యారావు, డా. వంశీకృష్ణ, డా. చైతన్య, సీనియర్ ప్రాక్టీషనర్స్ డా. సత్యనారాయణ, డా. చలం, డా. కృష్ణారావు, డా. పోలారావు, డా. ప్రసాద్ లను సాలువా కప్పి, పులమాలలు వేసి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ దంగేటి వెంకటరమణ, డా. కె.వి.వి. సత్యనారాయణ, డా. సుధాకర్, డా. శ్రీను, దేవానందం, పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



# ఈ నెల 10న మెగా టీచర్-పేరెంట్స్ సమావేశం

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్** : ఈ నెల 10వ తేదిన మెగా టీచర్- పేరెంట్స్ సమావేశం (పిటిఎం) నిర్వహించడం జరుగుతుందని, పెద్దాపురం డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ తెలిపారు. సోమవారం ఆయన తెలుపుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. దీనికి సంబంధించి పాఠశాల యజమాన్యాలకు విద్యాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు డివైఇఓ శర్మ తెలిపారు.

# హక్కుల రక్షణకు వినియోగదారుల రక్షణ మండలి తోడ్పాటు

**- జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి**

**అమలాపురం,మేజర్‌న్యూస్:** నూతనంగా ఏర్పడిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి వినియోగదారుల హక్కులను రక్షించడానికి ప్రోత్సహించడానికి తోడ్పాటును అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాలో నూతనంగా కోనసీమ జిల్లాలో జిల్లా వినియో గదారుల రక్షణ మండలి సభ్యులతో సమావేశం నిర్వహించి మండల విధి విధానాలపై అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత నూతనంగా మండలిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వస్తువులు, సేవల నాణ్యత సామర్థ్యం, స్వచ్ఛత ధర ప్రమాణం తెలుసుకునే హక్కుతో పాటు వ్యాపారంలో అనుచిత పద్ధతుల బారిన పడకుండా విని యోగదారులను కాపాడాల్సిన బాధ్యత కమిటీకి ఉందన్నారు. అణగారిన ప్రజల గొంతుకు ప్రాతినిధ్యం వహించడానికి సామాన్యుల చేతులు ఆయుధంగా ఉత్పాదక విలువైన సహకారం అందిస్తుందన్నారు. చౌక ధరల దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఎల్పిజి ఏజెన్సీలు, ఆరోగ్య సంరక్షణ రంగంలోని ఆసుపత్రులు, దయా గ్నోసిస్ సెంటర్లు దోపిడీలను అరికట్టి పారదర్శకమైన నాణ్యమైన విధానానికి కట్టుబడి ఉండేలా మండలి పని చేస్తుందన్నారు. ధరలు తూనికలు కొలతలు వ్యత్యాసాలను నివారించ డంతోపాటు ఆహార భద్రతా విషయంలో హోటల్లు రెస్టారెంట్లపై నియంత్రణ, కాలుష్య కారక ఆరోగ్య సమస్యల పట్ల,పరిశుద్ధమైన త్రాగు నీరు సరఫరా పట్ల నాణ్యమైన విద్యుత్ సరఫరాకై మండలి కృషి చేస్తుందన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం, జిల్లా స్థాయిలో వినియోగదారుల వివాదాలను పరిష్కరించి న్యాయం అందించేందుకు పని చేస్తుందన్నారు. వినియోగదారుల హక్కులపై అవగాహన బాధ్యత మండల సభ్యులదేనన్నారు. వినియోగదారులకు హక్కుల గురించి భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, పరిష్కారం పొందే హక్కు ఉందన్నారు. మోసాలను నివారించడం, తప్పుడు వాణిజ్య పద్ధతులు, లోపభూయిష్టమైన వస్తువులు, నాసిరకం సేవలను గుర్తించి వాటిని అరికట్టడానికి చర్యలు తీసు కోవడం చేయాలన్నారు వినియోగదారుల ఫిర్యా దులను స్వీకరించి, వాటిని పరిశీలించి, త్వరి తగతిన పరిష్కరించి పరిహారాలను అందజేయాలన్నారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి కడప ఉదయ భాస్కర్ మాట్లాడుతూ వాణిజ్య సంఘాలు, పౌర సమాజ సమూహాలతో కలిసి పనిచేయడంతో పాటుగా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు వస్తువులు లేదా సేవలకు సంబంధించిన ఫిర్యాదు లను స్వీకరించి విచారణలు నిర్వహించి, అవసరమైతే సాక్ష్యాలను సేకరిస్తూ వినియోగదారులకు న్యాయబద్ధమైన సేవలను అందించాలన్నారు. లోపభూయిష్టమైన వస్తువులను మార్చమని, లోపాలను సరిచేయమని, ధరను తిరిగి చెల్లించమని, నష్ట పరిహారం చెల్లించమని లేదా తప్పుడు వాణిజ్య పద్ధతులను నిలిపివేయమని ఆదేశాలు జారీ చేసే అధికారం మండలికి ఉందన్నారు. ముందుగా ఏ వ్యాపారి లేదా సేవా ప్రదాత వల్ల నష్టపోయారో వారికి ఒక నోటీసు ద్వారా మీ సమస్యను స్పష్టంగా వివరించి, మీరు ఏమి ఆశిస్తున్నారో తెలపాలన్నారు. సాధారణంగా సమస్యను కోర్టుకు వెళ్లకుండానే పరిష్కరించడానికి మండలి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ పి.శ్రీనివాస్, వినియోగదారుల పోరం సభ్యులు అరిగెల బలరామ్మూర్తి, ఆదిత్య కిరణ్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 180 కిలోలు గంజాయి పట్టివేత



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం పరిధిలో 180 కిలోల గంజాయిని పట్టుకొని, స్వాధీనం చేసుకున్నట్లు రంపచోడవరం ఎక్సైజ్ సిఐ శ్రీధర్ సోమవారం తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్,ఆంధ్రప్రదేశ్ ఆదేశాలు మేరకు ఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు ఆధ్వర్యంలో ఎస్‌టిఎఫ్ ఇన్సెపెక్టర్ త్రినాథ్, రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ పైడేశ్వరరావు, సిబ్బంది దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామ సమీపంలో రూట్ వాచ్ చేస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గంజాయి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 180 కిలోలు గంజాయిను స్వాధీనపరుచుకున్నట్లు సిఐ శ్రీధర్ తెలిపారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్సెక్టర్ శ్రీధర్ తెలిపారు.

## జూలై 3, 4 తేదీలలో పెదపూడి విజయ్‌కుమార్ జిల్లా పర్యటన

**అమలాపురం, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షులు డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ జూలై 3, 4 తేదీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలో పర్యటించను న్నారని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.పెద్దిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లి నుండి తూర్పు గోదావరి జిల్లా చేరుకుని తూర్పు గోదావరి, మరియు డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో జూలై 3,4 తేదీలలో పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ కుమార్ జూలై 4వ తేదీ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.పెద్దిరాజు ప్రకటనలో తెలిపారు.

## గంజాయి-మద్యం నియంత్రించాలి

**- మరిడమ్మ జాతరలో అశ్లీల నృత్యాలకు అనుమతి ఇవ్వకూడదు - సిపిఎం పార్టీ ఆర్డీఓకి వినతి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నెల రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, అమ్మవారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు పెద్దాపురం పట్టణానికి రావడం జరుగుతుందని, కావున ఈ సందర్భంగా నిర్వహించే జాతరలో అశ్లీల నృత్యాలు, జరగకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ మద్యం మత్తులో, గంజాయి మత్తులో యువత విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారని, ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనికి సంబంధించి చర్యలు తీసుకోవలసిందిగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, సిరపురపు బంగారాజు, తదితరులు ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ఏజెన్సీలో మెటల్ క్వారీలపై విచారణకు ఆదేశం



- ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామ సమీపంలోని మెటల్ క్వారీ విధివిధానాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్‌ని, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్‌ను ఆదేశించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం మండలం నరసాపురం గ్రామ సమీపంలోని మెటల్ క్వారీ అక్రమంగా నిర్వహిస్తున్నారని ఆదివాసీ సంఘం అధ్యక్షులు (ఏఎస్పి) కుంజ శ్రీను క్వారీలపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్‌ను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.టీడీఏ గ్రీవెన్స్‌లో వినతులు స్వీకారం :రంపచోడవరం ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈవారం 97 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వై.రామవరం మండలం పులుసుమామిడి గ్రామం నుండి రాయగడపాలెం గ్రామం వరకు సుమారు 12 కిలోమీటర్లకు సిసి రోడ్డు, మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఇక నరసన్న దొర, బొగ్గుల రాజారెడ్డి, కే.లింగారెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం వెట్టిచిలకల నుండి దబ్బవలస గ్రామ వరకు సుమారు మూడు కిలోమీటర్ల రహదారికి పనులు ప్రారంభించి మధ్యలో ఆపి వేయడం జరిగిందని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని కొండ్ల పండు రెడ్డి, సాధల కొమ్మిరెడ్డి, సోడి బాపన్న దొర దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో భవనాలకు మరమ్మతులు చేయించాలని విద్యా కమిటీ చైర్మన్ దుమంతు సుందర్ సింగ్ దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురైన పెనికిలపాడు, మూలమెట్ట ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని కారం మల్లమ్మ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం శోకులగూడెం ఈతలపాడు వీధి నుండి కోలాటం చింత గ్రామం వరకు సుమారు కిలోమీటర్ వరకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా సూండ్రు అన్నవరం ఇంటి నుండి కడబాల రంగయ్య ఇంటి వరకు 700 మీటర్లకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ కొమరం పండు దొర, ఎంపీటీసీ నరి పాపారావు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలంలోని తాళ్లపాలెం నుండి నిమ్మలపాలెం గ్రామం వరకు రోడ్డు, కల్వట్లు మరమ్మత్తులు చేయించాలని చిలకల గుణేశ్వరరావు, విండెల చిన్నారావు, విండెల ముట్టయ్య దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీ ప్రధానమైనదే




-డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ

-పీజీఆర్ఎస్ ద్వారా 19 అర్జీలు స్వీకరణ


**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీ ప్రధానమైనదేనని.. వాటిని తక్షణం పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 19 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 6, రెవెన్యూకి సంబంధించి 4, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి ఒకటి, టిడ్కోకి సంబంధించి రెండు, మెప్మాకి సంబంధించి ఒకటి ఉన్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోగా అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సోమవారం వచ్చిన అర్జీలు శనివారం నాటికల్లా క్లోజ్ అయ్యేలా.. ఆయా విభాగాల హెచ్ఓడీలు చొరవ చూపాలన్నారు. కొన్ని సందర్భాలలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలపై పరిశీలన చేయాల్సి ఉంటుందని.. కనుక వినతులపై అర్జీదారునికి కచ్చితంగా సరైన సమాధానం అందాలని సూచించారు. అలాగే ఫిర్యాదుదారు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదుచేసి.. ఎన్ని రోజుల్లో పరిష్కరించేది రసీదు ఇస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ గ్రీవెన్స్ పై ఆరా తీశారు. గతంలో వచ్చిన కొన్ని అర్జీలు ఇప్పటికీ క్లియర్ కాకపోవడానికి గల కారణాలను టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా సచివాలయ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఒక అర్జీదారుని నుంచి వచ్చిన అప్లికేషన్ ఏస్థాయిలోనూ పెండింగ్ ఉండకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఎంహెచ్ఓ వినూత్న, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి మఖ జన్మనక్షత్రం సందర్భంగా అమ్మవార్కి ముందుగా పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూధిలతో ప్రత్యేకఅభిషేకాలు అనంతరం బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ,అర్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకర శాస్త్రి,ఆసాదులు రాయరామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త పోస్టుకు నోటిఫికేషన్ విడుదల




**పెరవలి, మేజర్ న్యూస్** : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెరవలి పరిధిలో ఖండవల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న 3 ఆశా కార్యకర్తలు పోస్టులు లకు 1 ఆశ పోస్టు మాత్రమే ఖండవల్లి 3 దుర్గానగర్ సచివాలయంలో భర్తీ కొరకు జిల్లా వైద్యాధికారి రాజమండ్రి వారి ఉత్తర్వులతో 28/6/25 నోటిఫికేషన్ విడదల చేశారు అని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ అన్నారు. జూన్ 30వ తేదీ సోమవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఆశావహులు జూన్ నెల 28 వ తేదీ నుండి జూలై 5 వ తేదీ సాయంత్రం 4 గం.వరకు దరఖాస్తులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరవలి నందు ఉదయం 9 గంటల నుంచి 4 గంటలవరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు అని డాక్టర్ రాజనాల ప్రసాద్ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు విహెచ్ ఎస్ఎస్ సి కమిటీ లేదా ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకోగలరు.ఖండవల్లి గ్రామపరిధిలో అనగా ఖండవల్లి-3 లో దుర్గానగర్ సచివాలయంలో ఒక ఆశా పోస్ట్ మాత్రమే అనుమతించడం జరిగింది, దరఖాస్తు చేసుకునే వారు కనీసం 10 వ తరగతి చదివి ఆ గ్రామ నివాసి అయిన కోడలు వితంతువు/విడాకులు తీసుకున్న మహిళ/ విడిగా ఉంటున్న మహిళ అయ్యి 25 నుండి 45 సం లోపు వయసు గల వారు అర్హులని వారే దరఖాస్తు చేసుకోవాలని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు.

# డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అందజేసిన స్థానిక టిడిపి నేతలు




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : నగర పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ గురుకుల పాఠశాలల యందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను,నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమడ సత్యవతి చలమయ్య, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి, పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి, ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు.నగరంలో కోనేటి బడి,లింగవరం కాలనీ,అంబేద్కర్ నగర్,జూనియర్ కళాశాల నందు నాయకులు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల కు అవసరమగు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకునే విధంగా పరిపాలన సాగిస్తోందని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం,అలాగే విద్యార్థులకు అవసరమగు పుస్తకాలు షూలు, బ్యాగ్, స్కూలు బట్టలు, ఇలా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ ముందుకు సాగాలని సూచించారు.సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు రావాలంటే అది ఒక్క విద్యతో మాత్రమే సాధ్యమని సందర్భంగా తెలిపారు.బాలయోగి గురుకుల బాలికలపాఠశాల ప్రిన్సిపల్ శారద నాయకులను పాఠశాలకు అభివృద్ధికి దోహద పడాలని నాయకులను కోరారు.శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ సూచనల మేరకు పాఠశాలకు కావలసిన,మౌలిక వసతులు,తో పాటు ప్రతి అంశంపై దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు బి.అబ్బాయి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు వాగు రాజేష్, జొన్నడ వీరబాబు,కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను బిజెపి నేతలు గట్టిం వెంకట రమణ,రెడ్డి రాజు,కర్రోతు గాంధీ, రుచి రమేష్, విద్యా కమిటీ చైర్మన్ లు,పాఠశాల అధ్యాపకులు,పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం అందివ్వాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీనీ నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో వి.వి.ఎస్.లక్ష్మణ్ రావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్, సిపిఓ త్రినాథ్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 556 అర్జీలు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి తర్వాత వాటిని మరలా రాష్ట్రస్థాయిలో ఆడిట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆడిట్లో గుర్తించిన లోపాలపై సంబంధిత జిల్లా అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ పిర్యాదులు రీఓపెన్ అయ్యే శాఖలు అధికారులు దరఖాస్తుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్. వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బకాయిలను తక్షణమే చెల్లించాలి



**– ఆర్డీఓకు వైసిపి రైతు నాయకులు వినతిపత్రం**

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు ఇనకొండ వీరవిష్ణుచక్రం, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, పార్టీ సీనియర్ నేత శ్రీరంగ నాయకులు, నల్లల గోవిందు, గోపు సత్యకృష్ణ, ఆకుల వీరబాబు, రంగనాథం శ్రీనివాసరావు, జ్యోతుల నాగు, తదితరులు మాట్లాడుతూ ధాన్యం బకాయిలను తక్షణమే రైతులకు చెల్లించాలని, అలాగే రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఆర్డీఓ కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలనపై ఇంటింటా ప్రచారం

**– పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి**
**– కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపు**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు నినాదంతో పార్టీ శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రామచంద్రపురం రూరల్ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు కూటమి సుపరిపాలన ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని అన్నారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఇంటింటా వివరించేందుకు డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టి, మై టిడిపి యాప్ ను ప్రజలకు పరిచయం చేస్తామన్నారు. ఇప్పటికే యాప్ను ఉపయోగించే విధానాన్ని అమలాపురం పార్లమెంటు కన్వీనర్ పలివెల ప్రకాష్ శిక్షణ ఇచ్చారన్నారు. ఏడాదిలోపే 90 శాతం పైగా హామీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పట్టణ, గ్రామ కమిటీలు విజయవంతంగా నియమించడం జరిగిందని, జూలై 2 నుంచి జరిగే ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్రరావు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకె సాంబశివరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తొలుత రామచంద్రపురం రూరల్ మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు, వాసంశెట్టి సత్యం, కాకినాడ రామారావు, ఇతర నాయకుల సమక్షంలో రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబుతో పాటు, 25 గ్రామ కమిటీలు, 14 యూనిట్లు, 79 బూత్‌లు, 6 క్లస్టర్‌ను సభలో ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీలను పలువురు హర్షద్వానాల మధ్య అభినందనలు తెలిపారు.

# జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన కిడ్నాపైన బాలిక కుటుంబ సభ్యులు



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా కరప పోలీస్ స్టేషన్ పరిధిలో రాజస్థాన్‌కు చెందిన బంజారా పాయల్ (15) అనే బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ఈ నెల 8న ప్రేమ పేరుతో, మోసంతో కిడ్నాప్ చేయడం జరిగింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో కరప పోలీస్‌లు, కాకినాడ రూరల్ సిఐ ఆధ్వర్యంలో వేగంగా స్పందించి, గాలింపు చేపట్టి బాలికను కర్ణాటక రాష్ట్రములో శనివారం గుర్తించి, బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు, బంధువులతో కలిసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్‌ని కలిసి తమ పాపను క్షేమంగా తమకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 అర్జీలు



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ వాణి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, వ్యవసాయ శాఖ ఏడి దైవకుమార్, హెచ్‌డబ్ల్యూఓ అబ్బులు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆహా ఏమి రుచి".. పాఠశాల మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ ప్రశంస

**–విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేసిన కలెక్టర్, జేసి**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : తాళ్లపూడి మండలం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సోమవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని ప్రశంసించారు. "ప్రతిరోజు ఇలాగే ఉంటుందా" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్ పి ప్రశాంతి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తమ పాఠశాలకు రావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు , మిడ్ డే మిల్ సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేయడం జరిగింది. అంతే ఉత్సాహంతో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

# జూలై 1 నుండి జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం




– గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు

**అమలాపురం, మేజర్ న్యూస్** : కమిషనర్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం-2025 ను జూలై 1 నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర తెలిపారు. సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ప్రచార గోడపత్రికను ఆయన ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మూలంగాతీవ్రమైన జ్వరం లేదా అంతకంటే ఎక్కువ తలనొప్పి, కీళ్ళు కండరాల నొప్పులు, వణుకు, బలహీనత అలసట వస్తాయన్నారు. చర్మంపై ఎర్రటి దదుర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి రక్త పరీక్ష ఎలిసా ద్వారా నిర్ధారించవచ్చున న్నారు. నివారణ కొరకు నిల్వ వున్న నీటిని గుర్తించి పరిశు భ్రత పాటించాలని సూచించారు. నీటి నిల్వ లపై మూతలు పెట్టాలన్నారు. ఇంటిలో ఇంటి చుట్టుప్రక్కల వారంపై బడిన నిల్వ వున్న నీటిని గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఇంటిలో ఇంటి పరిసరాలలో ఉన్న వృధా వస్తువులను తీసివేసి శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటిలో నున్న నీటి తొట్ల మీద, టాంకులపైన, సంపుల మీద మూతలు అమర్చడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ వ్యాధిపై అహగాహనను పెంపొందించి, వ్యాధి లక్షణాలు న్న వారిని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తగిన చికిత్స కొరకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ కే శంకర్రావు, అదనపు డిఎం అండ్ హెచ్ఓ సిహెచ్.వి.వరలక్ష్మి, మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ కబేళాను తెరవద్దు...

– దళిత కాలనీల్లో అభివృద్ధిని అడ్డుకోవద్దు... – అగ్రహారం కాలనీవాసుల ఆవేదన



**పిఠాపురం, మేజర్ న్యూస్** : దళిత కాలనీలలో అభివృద్ధి జరగడం లేదని అగ్రహారం కాలనీ నాయకులు బత్తిన రాజశేఖర్, వజ్రపు వీరేష్ అన్నారు. అగ్రహారం కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. తమ సమస్యలను మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకా రావుకు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అగ్రహారం కాలనీలో మూతపడిన కబేళాను తెరిచేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని, దుర్గంధం వెదజల్లుతూ... కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేసే కబేళాను తెరిస్తే సహించేది లేదన్నారు. జనావాసాల మధ్య కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కోటి 20 లక్షలతో 1,30 వార్డులలో పలు అభివృద్ధి పనులు చేసేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినప్పటికీ ఇప్పటివరకు అధికారులు టెండర్లకు పిలకకపోవడం అభివృద్ధిని అడ్డుకోవడమేన్నారు. సదరు పనులకు త్వరితగతిన టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలని కోరారు. జూన్ 15 లోపు టెండర్లు పిలుస్తామని, కబేళా విషయమై అధికారులకు నివేదిస్తామని కమిషనర్ ఎన్. కనకరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో... నాయకులు వజ్రపు బాబి, గుండుపల్లి కుమార్ బాబు, దిమ్మల సత్తిబాబు, వజ్రపు జాన్, చీకోటి నవీన్ కుమార్, చిట్టుమూరి అచ్చిరాజు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రంగారావు మాస్టారు సేవలు మరువలేము..



–పదవీవిరమణ సభలో పలువురు ప్రశంసలు...

**కాజులూరు, మేజర్ న్యూస్** : పదవీవిరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే కానీ జీవితానికి కాదని ,మిగిలిన శేష జీవితం అంతా కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దంతులూరి అనంత వర్మ అన్నారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు గా గత 35 సంవత్సరాలుగా పనిచేస్తూ నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన మల్లిపూడి రంగారావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.విద్యార్థులకు ఎన్నోమెళకువలు నేర్పి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం లో రంగారావు చాలా కృషి చేశారని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు దాట్ల దేవదానం రాజు పాఠశాల డైరెక్టర్ దంతులూరి కొండరా , విశ్రాంత హెచ్.ఎం . ఎస్ కే వీరభద్రరాజు, జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, రెడ్డి నాయుడు మాజీ సహకార సంఘ అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు ఉపాధ్యాయుల స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ వెలువలి రామం వరద వెంకట నాగేశ్వరరావు కనుమూరి సమాజాభివృద్ధికి కృషి చేయాలి ప్రజాశక్తి కాజులూరు విశ్రాంత ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దంతులూరి అనంత వర్మ అన్నారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు గా గత 35 సంవత్సరాలుగా పనిచేస్తూ నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన మల్లిపూడి రంగారావు పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం లో అనంతవరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ముఖ్యమైన జీవన ఘట్టంలో విద్యార్థులను ఎన్నో మెలికలు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చారన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగానికి తప్ప జీవితానికి కాదని మిగిలిన శేష జీవితమంతా కుటుంబ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు దాట్ల దేవదానం రాజు పాఠశాల డైరెక్టర్ దంతులూరి కొండరాజు, విశ్రాంత హెచ్.ఎం.ఎస్ కే వీరభద్రరాజు , జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, రెడ్డి నాయుడు మాజీ సహకార సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు ఉపాధ్యాయుల స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ వెలువలి రామం, వెలువలి సుబ్రహ్మణ్యం వరద వెంకట నాగేశ్వరరావు కనుమూరి రామకృష్ణ, పలువురి విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి క్రీడల్లో రావులపాలెం బ్రాంచ్ ప్రతిభా ప్రదర్శన

– జోనల్ స్థాయికి ముగ్గురు ఎంపిక

– సన్మానించిన స్పోర్ట్స్ క్లబ్



**రావులపాలెం, మేజర్ న్యూస్** : ప్రతి సంవత్సరం ఎల్ఐసిలో నిర్వహించే వార్షిక క్రీడల పోటీల్లో రాజమండ్రి డివిజన్ స్థాయిలో ఇటీవల నిర్వ హించిన అథ్లెటిక్స్ పోటీల్లో రావులపాలెం బ్రాంచ్‌కు చెందిన ముగ్గురు ఉద్యోగులు ప్రతిభాపాటవాలు ప్రదర్శించి జోనల్ స్థాయికి అర్హత సాధించారు. చెస్ విభాగంలో కె.వరప్రసాద్ రావు, 100 మీటర్ల పరుగులో కె.రాహుల్, వాలీబాల్ విభాగంలో టి.సురేష్ కుమార్ విజేతలుగా నిలిచారు. ఈ ముగ్గురు ఆటగాళ్లు ఇప్పుడు జోనల్ స్థాయిలో బ్రాంచ్ తరఫున పోటీలో పాల్గొనబోతున్నారు.

ఈ సందర్భంగా సోమవారం రావులపాలెం ఎల్ఐసి కార్యాలయంలో ఎంప్లాయిస్ స్పోర్ట్స్ అండ్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ మరియు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.ఎన్.స్వామి నేతృత్వంలో వీరిని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు ఈ కార్యక్రమానికి హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు.

## ఎక్సైజ్ దాడుల్లో 20లీ. సారాయి స్వాధీనం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి సోమవారం జగ్గంపేట మండలం లోని జగ్గంపేట గ్రామంలో నాటు సారాయి అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాయిను స్వాధీనం చేసుకొని పెద్దాపురం కోర్టులో హాజరు పరచిరిమాండ్‌కి తరలించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ అర్జున్ రావు తెలిపారు. ఈ కేసులో సారాయిని సప్లై చేస్తున్న వ్యక్తి ని కూడా ఇన్వాల్వ్ చేయడం జరిగిందని, అలాగే నవోదయ 2.0లో భాగంగా పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల 12 గ్రామాలను సారాయి రహిత గ్రామాలుగా, గ్రామ పెద్దలు మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో తీర్మానం చేసి, వాటిని నాటు సారాయి రహిత గ్రామాలుగా చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ అర్జునరావు తెలిపారు అలాగే ఎవరైనా అక్రమ సారాయి, మద్యం అమ్మిన, సప్లై చేసిన ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని సిఐ హెచ్చరించారు.

## మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా




**కాకినాడ, మేజర్ న్యూస్** : మీడియా సంస్థలు ప్రసారం చేసిన వార్తలపై అభ్యంతరాలు ఉండే రి జా ం ు ు న్డ ర్ ఇవ్వాలని, లీగల్‌గా ప్రొసీడ్ కావాలి తప్ప భౌతిక దాడులు చేయకూడదని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కాకినాడ జిల్లా శాఖ సూచించింది.

హైదరాబాదులో మహా న్యూస్ ఛానల్‌పై జరిగిన జరిగిన దాడిని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షుడు అంజిబాబు ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. ఫోన్ ట్యాపింగ్‌కి సంబంధించి ప్రసారం చేసిన వార్తపై మహా న్యూస్ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే లీగల్‌గా చర్యలు తీసుకునే అవకాశం ఉందని, భౌతిక దాడులు చేయకూడదని సూచించారు. దాడులకు పాల్పడ్డవారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంబశివరావు, దుర్రాని, ఎస్.ఎన్. రెడ్డి, శ్రీధర్, సురేష్ ధర్మరాజు, యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధ్వాన్న పారిశుధ్యంపై ఆగ్రహం...



**-ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు తీరు మారలేదన్న కౌన్సిలర్లు**

**పిఠాపురం, మేజర్‌న్యూస్** : పిఠాపురం పట్టణంలో నెలకొన్న అధ్వాన్న పారిశుధ్యంపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విన్నవించినా..అధికారులు తీరు మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం గండేపల్లి సూర్యావతి రామారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఎక్కడ చెత్త అక్కడే ఉంటోందని ఏడవ వార్డు కౌన్సిలర్ బోను దేవా ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలో పనిచేస్తున్న వర్కర్లను పక్కవార్డులలోకి మార్చడం ఎందుకని, కనీసం వార్డులలో బ్లీచింగ్ జల్లి ఆరు నెలలు అయిందని ఇప్పటికీ ఎక్కడ బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవన్నారు. అసలే వర్షాకాలమని, పారిశుధ్య నిర్వహణ ఈ విధంగా కొనసాగితే ప్రజలు రోగాలు బారిన పడడం ఖాయమని రెండవ వార్డ్ కౌన్సిలర్ ఎస్. లలిత ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంబడి చెత్తను వెదజల్లేందుకు ట్రాక్టర్లు వినియోగిస్తున్నారా...? చెత్తను తరలించేందుకు వినియోగిస్తున్నారా... అని మున్సిపల్ ప్రతిపక్ష నేత, 10వ వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ ప్రశ్నించారు. చెత్తను తరలించే ట్రాక్టర్ల పనితీరు అధ్వానంగా ఉందని కౌన్సిలర్ చెల్లూరు లోవరాజు అన్నారు. ఇతర కౌన్సిలర్లు మాట్లాడుతూ... పలు వార్డులలో శానిటేషన్ ఎక్కడ సరిగ్గా జరగటం లేదని, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వార్డులలో ప్రజలకు ఏమి సమాధానంచెప్పాలో అర్థం కావట్లేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న తాము సమస్యలు తీర్చలేనప్పుడు ఇంకా తాము ఎందుకని, కనీసం వార్డులలో చెత్త ఎత్తించలేకపోతున్నామని, ఎన్నిసార్లు విన్నవించినా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలు నిధులు వస్తున్నాయని చెప్పడమే తప్ప ఎక్కడ అభివృద్ధి లేదని కౌన్సిలర్ బోను దేవా అన్నారు. ఈ సమావేశంలో 13 అంశాలు చర్చకు రాగా... 3 అంశాలను వాయిదా వేసి 10 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు.

# ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులకు కష్టాలు



**పెరవలి, మేజర్ న్యూస్** : కానూరులో కల్వర్టు నిర్మాణం ప్రజలకు సాధారణ ప్రయాణికులతో పాటుగా చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకు చెందిన స్థానిక ప్రజలు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెయిన్ రోడ్డు మూసివేయడం వలన, వాహనదారులు, స్థానిక ప్రజలు కానూరు -నడుపల్లి కోట మీదుగా కొండలమ్మ గుడి వైపు ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. కానూరు నుండి నడుపల్లికోట రోడ్డు అధ్వాన్నముగా ఉండడం వల్ల, కొద్ది పాటి వర్షానికి బురద మయంగా మారి వాహనాలు బురదలో కురుకుపోతున్నాయి.

జూన్ 30వ తేదీ సోమవారం అరటి గెలల లారీ బురదలో కురుకుపోవడంతో సుమారు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు కానూరు నుండి నడుపల్లి కోట వరకు ట్రాఫిక్ స్తంభించి పోవడం వలన,మధ్యలో ఆర్టీసీ బస్సు కూడా ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు, స్థానిక గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాలని బీఎస్పీ కానూరు సెక్టార్ అధ్యక్షులు కప్పల ఇశ్రాయిల్ డిమాండ్ చేశారు.

# డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అందజేసిన స్థానిక టిడిపి నేతలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : నగర పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ గురుకుల పాఠశాలల యందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను,నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమడ సత్యవతి చలమయ్య, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి, పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి, ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు.నగరంలో కోనేటి బడి,లింగవరం కాలనీ,అంబేద్కర్ నగర్,జూనియర్ కళాశాల నందు నాయకులు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల కు అవసరమగు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకునే విధంగా పరిపాలన సాగిస్తోందని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యం,అలాగే విద్యార్థులకు అవసరమగు పుస్తకాలు షూలు, బ్యాగ్, స్కూలు బట్టలు, ఇలా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు రావాలంటే అది ఒక్క విద్యతో మాత్రమే సాధ్యమని సందర్భంగా తెలిపారు. బాలయోగి గురుకుల బాలికలపాఠశాల ప్రిన్సిపల్ శారద నాయకులను పాఠశాలకు అభివృద్ధికి దోహద పడాలని నాయకులను కోరారు.శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ సూచనల మేరకు పాఠశాలకు కావలసిన,మౌలిక వసతులు,తో పాటు ప్రతి అంశంపై దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు బి.అబ్బాయి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు వాగు రాజేష్, జొన్నడ వీరబాబు,కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను బిజెపి నేతలు గట్టిం వెంకట రమణ,రెడ్డి రాజు,కర్రోతు గాంధీ,రుచి రమేష్, విద్యా కమిటీ చైర్మన్ లు,పాఠశాల అధ్యాపకులు,పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా న్యూస్‌పై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం



**కలెక్టర్ షాన్మోహన్ ను కలిసిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్)**

**కాకినాడ, మేజర్ న్యూస్** : హైదరాబాద్ మహా న్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ కు చెందిన వ్యక్తులు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) తీవ్రంగా ఖండించింది. జిల్లా కలెక్టర్ షాన్మోహన్‌కు జాప్ కమిటీ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రసారం చేసిన వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం అలా కాని పక్షంలో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియాకు పిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా, అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయటాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులకు పాల్పడిన బిఆర్ఎస్ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కాకినాడ జాప్ అధ్యక్షుడు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ వార్తలపై అభ్యంతరాలు ఉంటే ఏకంగా మీడియా కార్యాలయంపై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసము చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇది మీడియాపై బెదిరింపులుగా భావిస్తున్నామన్నారు. మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతోపాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడినవారు, అందుకు ప్రేరేపించినవారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్ వర్మ, కట్ట వెంకట్, గీసాల శ్రీనివాస్, పరమేష్, శ్రీహరి, వెంకట్, మంగా వెంకట శివ రామకృష్ణ తో పాటు పలువురు జాప్ సభ్యులు పాల్గొన్నారు.

# "పిజిఆర్ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**-1100 కాల్ సెంటర్ నెంబర్‌కు ఫిర్యాదులు అర్జీలు తెలపండి**

**-డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను ఆర్డీఓ తరపున డివిజన్ స్థాయి అధికారులతో కలసి డివిజనల్ పరిపాలన అధికారిణి యం.సుజాత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 13 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

# ఎర్రకాలువ ముంపుకు గురై పంట నష్టపోయిన 4,631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

**- 2024 జులైలో భారీ వర్షాల వల్ల 3,071.41 హెక్టార్లలో పంట నష్టపోయిన రైతాంగం**
**- ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసినందుకు నియోజకవర్గ రైతాంగం తరపున సీఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**
**-ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక ప్రణాళిక.. శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడి**
**-మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గ రైతాంగం హర్షం**

**నిడదవోలు, మేజర్‌న్యూస్** : 2024 జూలై నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల ధాటికి నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ ముంపుకు గురై పంట నష్టపోయిన 4,631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ అందించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసినందుకు నియోజకవర్గ రైతాంగం తరపున సీఎం చంద్రబాబునాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో తమకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గ బాధిత రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలపడమే గాక, సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 2024 జూలై నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ పొంగిపొర్లి, పలు గ్రామాల్లో పంటలు ముంపుకు లోనయ్యాయన్నారు. ఆ పరిస్థితులను తాను ప్రత్యక్షంగా చూశానని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో 3,071.41 హెక్టార్లలో పంటలు నష్టపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ పరిస్థితులను గమనించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి 4,631 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 కోట్ల 22 లక్షల 919 వేల పంట నష్టపరిహార సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడం, నాట్లు వేస్తున్న సమయంలో ఈ ఇన్ పుట్ సబ్సిడీ సాయం అందడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి దుర్గేష్ అన్నారు.రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వం ఎర్రకాలువ వరద నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఏ చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రతి సంవత్సరం రైతులు నష్టాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఎర్రకాలువ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు.

## కాకినాడ నార్త్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో
# 3 నాటుసారాయి రహిత గ్రామాలు




**- ఫలితాలు ఇస్తున్న ఎక్సైజ్ అధికారుల చర్యలు**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ రూరల్ మండలం లోని రెండు గ్రామాలను మరియు సామర్లకోట లోని ఒక గ్రామాన్ని (మొత్తం మూడు గ్రామలను) నాటుసారా రహిత గ్రామాలుగ ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. సోమవారం ఎక్సైజ్ సి.ఐ కె.రామ మోహన్ రావు ఆధ్వర్యంలో సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎక్సైజ్ సిఐ కె.రామమెహన్‌రావు మాట్లాడుతూ సామర్లకోట మండలలోని ఉండూరు గ్రామంలో గతంలో నాటుసారాయి విక్రయాలు జరిగేవి అని, ప్రభత్వం ప్రవేశపెట్టిన సహొదయం 2.0 పథకంపై విస్తుతంగా ప్రచారం నిర్వహించి ఆ గ్రామంలో ప్రజలు నాటుసారాయి జోలికి వెళ్ళకుండా ఇతర (జీవనోపాధి) జీవనాధారాలు కల్పిస్తున్నాము అని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖాల సహకారంతో సమన్వయంతో నాటుసారాయి నిర్మూలించాం అని అన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలం, సర్పవరం మరియు తమ్మవరం గ్రామాలలో కూడా గతంలో నాటుసారాయి ఉండేది అని, ఈ "నవోదయం-2.0" పథకం లో భాగంగా పైన తెల్పిన చర్యలు చేపట్టి గ్రామాలను నాటుసారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినట్లే, అక్కడ కూడా గ్రామ సభలు నిర్వహించి ఈ నెలలో నాటుసారాయి రహిత గ్రామాలుగా వాటిని డిక్లేర్ చేసినట్లు తెలిపారు. ఇక మీదట గ్రామాలలో నాటుసారాయి సమాచారం ఉన్నట్టతే టోల్ ఫ్రీ నెం 14405కు ఫోన్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హెచ్.డబ్ల్యూ.బి.కుమార్, బి.ఎన్.ఎస్.వరహాలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలి

**-సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది**
**-మహిళలకు కష్ట సమయంలో శక్తి యాప్ ఉపయోగపడుతుంది**
**-డీఎస్పీ మురళీమోహన్**




**కొత్తపేట, మేజర్ న్యూస్** : ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ సూచించారు.స్థానిక వికెవి డిగ్రీ కాలేజీ నందు శక్తి యాప్ మీద అవగాహన సదస్సు డ్రగ్స్ దుర్వినియోగం మీద అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మురళీమోహన్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు.కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక,చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని,వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని,వారు గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి,వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు.మీ పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకువచ్చిన శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని అన్నారు.మహిళలకు కష్ట సమయం లో శక్తియాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు

**- సర్పంచ్ మెర్ల రాము**



**ఆత్రేయపురం ,మేజర్‌న్యూస్** : విద్య తోనే ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చని సర్పంచ్ మెర్లరాముఅన్నారు. సోమవారం మండల పరిధిలోని మెర్లపాలెం నెంబర్-2 హరిజన పేట ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్, షూలు విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల శివశంకర్, మల్లవరపు నాగరాజు,మెర్ల లక్ష్మీపతి, సన్నపు గుణ భూషణం, ఇర్లపాటి నరసయ్య, నాతి వెంగళ రాయుడు, సన్నపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**- తాసిల్దార్ రాజేశ్వరరావు**



**ఆత్రేయపురం ,మేజర్ న్యూస్** : ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి రాజ్యాంగ పరంగా కల్పించిన చట్టాలపై అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహ సిల్దార్ టీ.రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మెర్లపాలెం హరిజనపేటలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పలు చట్టాల ద్వారా దళితులుకు రాజ్యాంగపరంగా వచ్చే హక్కులు, చట్టలు తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాపాక శ్రీరామచంద్రమూర్తి, గ్రామ విఆర్ఓ శ్రీనివాస్, టిడిపి నాయకులు నాతి వెంగళ రాయుడు, సన్నపు గుణ భూషణం తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం పిజిఆర్‌ఎస్‌కు 46 అర్జీలు -పాడాపిడి ఏ.చైత్ర వర్షిణి



**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 46 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -22, మునిసిపాలిటీ-15, పిఆర్ - 5, ఇతరములు -4 వచ్చాయని ఆమె తెలిపారు. ఈఅర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపిడివో బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.